# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 31 మే, 2025 | పేజీలు :8


## ప్రభుత్వ విప్‌కు ఖతర్‌లో ఘన స్వాగతం



**ప్రజాపక్షం/ మల్లాపూర్:** తెలంగాణ గల్ఫ్ సమితి ఆధ్వర్యంలో ఖతర్ దేశంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరవుతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీను కు ప్రవాసి భారతీయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శుక్రవారం చేరుకున్న ఖతార్ చేరుకున్న ప్రభుత్వ విప్ కు ఎయిర్ పోర్ట్ లో ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభాస్ భారతీయులు హైమద్, శ్రీనివాస్ బాలకృష్ణ ప్రసాద్ వినయ్ తదితరులున్నారు.

# పర్యాటక రంగానికి ప్రాధాన్యత





### ఏకో టూరిజంకు నిధులు ఉన్నాయి

**ప్రజాపక్షం/నందిపేట్:** కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పర్యాటక రంగానికి ప్రాధాన్యత ఇస్తారను కుంటే కనీసం సభలో ప్రస్తావన రాలేదు. ప్రస్తుతం దీనిపై ప్రభుత్వం దృష్టి సారించింది. అటవీ శాఖ అధికారుల సర్వే, స్తల పరిశీలన పనులు చక చకా సాగుతున్నాయి. అవసరమైన నిదులు ఉన్నాయి. కార్యాచరణ సిద్దం చేయాలని యంత్రాంగానికి సూచించింది. దీన్ని చూస్తే ఏకో టూరిజంకు మంచి రోజులు వచ్చాయని తెలుస్తుంది. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల సమీపంలో శ్రీరాంసాగర్ పరివాహక ప్రాంతంలో ఏకో టూరిజం ఏర్పాటు చేసి పర్యాటక రంగానికి ప్రాధాన్యత ఇస్తారని ఈ ప్రాంత వాసులు ఎదురుచూసారు. కానీ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలలో దీని గురించి పట్టించుకోకపోవడం నిధులు కేటాయించకపోవడం పట్ల ఈ ప్రాంత వాసుల కలగానే మిగిలిపోయింది. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు ఈ ప్రాంతం అనువైందని సర్వేచేసి నివేదికను ప్రభుత్వానికి పంపారు. అధికారుల హంగామా చూసి ఈసారి శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని అనుకుంటే ఒక్కపైసా ఇవ్వకపోడం, కనీసం ఏకో టూరిజం గురించి ప్రస్తావన రాకపోవడం పలువురిని ఆశ్చర్యపరిచింది. గత ప్రభుత్వం దీని గురించి ఆసక్తి చూపించింది. అప్పటి రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న శాంత కుమారి గోదావరి పరివాహక ప్రాంతం చూసి సంతోషం వ్యక్తం చేస్తు త్వరగా సర్వేచేసి నివేదిక పంపాలని ఆదేశించారు. వేసవి కాలంలో వేరే ప్రాంతాల నుంచి ప్లెమింగో పక్షులు, కృష్ణ జింకలు విహరించడంతో పలువురు పర్యాటకులు రావడం, అయినా వారు ఉండటానికి సౌకర్యాలు లేకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా పర్యాటక రంగం గురించి పట్టించుకునే వారు కరువయ్యారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి బాసర వరకు బోటింగ్, నందిపేట్‌లోని ఉమ్మెడ, డొంకేశ్వర్ మండలంలోని గాదేపల్లి వద్ద గెస్ట్ హౌజ్‌ల నిర్మాణం, పర్యాటకులను ఉత్సాహపరిచేందుకు రిసార్టులు, గార్డెన్ వంటి సదుపాయాలు కల్పించేందుకు రెవెన్యూ అదికారులు స్థల సేకరణ పనులు పూర్తిచేశారు. అంతేకాకుండా కృష్ణ జింకలు, దుప్పిలు, నెమళ్ల రక్షణ కోసం

తరువాయి 5లో

## గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/చొప్పదండి:** ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని, ఓటమి గెలుపుకు నాందిగా భావించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గత నెల రోజులుగా జరుగుతున్న సిపిఎల్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. నెల రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీల్లో చొప్పదండి పట్టణంలోని 13వ వార్డు, నాలుగో వార్డు జట్లు ఫైనల్‌కు వచ్చాయి. ఫైనల్‌లో 13వ వార్డు జట్టు విజయం సాధించి విన్నర్ కప్పును కైవసం చేసుకుంది. విన్నర్ జట్టుకు కప్‌తో పాటు రూ.20వేల ప్రైజ్ మనీ, రన్నర్ కప్పుతో పాటు పదివేల పారితోషికాన్ని నాలుగో వార్డు జట్టు గెలుచుకుంది. ఈ పోటీలను గత నాలుగు సంవత్సరాలుగా పట్టణంలోని భద్రాద్రి క్రికెట్ టీం నిర్వహిస్తూ వస్తుంది. ఎస్‌విజేసీ కళాశాలల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మరిమడ్ల రాజిరెడ్డి, సందీప్, శ్రావణ్, తిరుపతి పాల్గొన్నారు.



## గుంతలను పూడ్చి వేయించిన ఎస్ఐ



**ప్రజా పక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం బ్లాక్ చౌరస్తా నుండి మల్యాల ఎక్స్ రోడ్ వరకు ఉన్న ప్రధాన రహదారి పై ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్ పై బారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై నరేష్ కుమార్ స్పందించి తన సిబ్బంది తో కలసి ఎక్స్ రోడ్ వరకు ఉన్న గుంతలను పూడ్చి వేయించారు.ప్రమాదాలు జరగకుండా గుంతలను పూడ్చి వేయించి నట్లు ఎస్సై తెలిపారు.

## ఇందిరమ్మ మోడల్ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కోటగిరి:** కోటగిరి మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల మోడల్ ఇండ్లను శుక్రవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందచేశామన్నారు. సామూహికంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశామన్నారు. పోతంగల్, కోటగిరి మండలంలో 510మందికి ఇండ్ల మంజూరు పత్రాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో చైర్మన్ కాసుల బాల్‌రాజ్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు పాల్గొన్నారు.

# దళితుల గురించి మాట్లాడే హక్కు కవితకు లేదు



**ప్రజాపక్షం/గంగాధర:** దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు కల్వకుంట్ల కవితకు, బిఆర్ఎస్ నేతలకు లేదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. దళితులను అవమానించింది బిఆర్ఎస్ పార్టీయేనన్నారు. తెలంగాణ ఏర్పడితే తొలి సీఎం దళితుడే ఉంటాడనని కెసిఆర్ మాట తప్పలేదా? అని ప్రశ్నించారు. స్వయంగా సీఎంగా కెసిఆర్ ఉన్నప్పుడు దళిత మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మీడియా ముందు నెట్టేస్తూ అవమానించారని గుర్తు చేశారు. దళితబంధు పేరుతో దళితులను దగా చేశాడన్నారు. మూడు ఎకరాల భూమి అంటూ దళితులను నిండా ముంచాడన్నారు. దళితులకు కాంగ్రెస్ అగ్రపీఠం వేస్తోందన్నారు. ఏఐసిసి ఇంచార్జిగా దళిత బిడ్డను నియమించిందని, తెలంగాణ డిప్యూటీ సీఎంగా దళితుడు మల్లు భట్టి విక్రమార్కకు అవకాశమిచ్చారని పేర్కొన్నారు. దళితులకు అన్ని రంగాల్లో పెద్ద పీట వేస్తూ సామాజిక న్యాయం పాటిస్తున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. కల్వకుంట్ల కవిత కుటుంబ తగాదాలను కాంగ్రెస్ మీద రుద్దొద్దని సూచించారు. తెలంగాణలో దళిత ఎమ్మెల్యేలకు కనీసం కెసిఆర్ అపాయింట్‌మెంట్ సైతం ఇవ్వలేదని, దళిత మంత్రులను దారుణంగా అవమానించి క్యాబినెట్ నుంచే బహిష్కరించిన ఘన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదన్నారు.

## ఐవిహై పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని సీతారాంపూర్‌లో గల ఐవిహై పాఠశాలలో వ్యవస్థాపకుడు పసుల మహేష్, కో చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో గత 30 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి కాల శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విధ్యార్థులకు ఉచిత కంప్యూటర్ పరిజ్ఞానంతో కూడిన మెరుగైన విద్యను ప్రభుత్వ ప్రోత్సాహంతో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో కలెక్టర్ సహకారంతో విధ్యార్థులకు అందించామని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 150 మంది విధ్యార్థులు ఎంతో ఆసక్తిగా నేర్చుకున్నారని తెలిపారు. ఈ మేరకు క్వాలిటీ అశోక్‌రెడ్డి, డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ రాంబాబు చేతుల మీదుగా విధ్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ప్రకృతి వ్యవసాయ లబ్ధిదారుల ఎంపిక నేడు

**ప్రజాపక్షం/గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో ప్రకృతి వ్యవసాయానికై లబ్ధిదారుల ఎంపిక సమావేశం, ఫార్మర్ ఐ.డి. కార్డుకై నమోదు కార్యక్రమాన్ని శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ తెలిపారు. కన్నాలలోని 125 ఎకరాల భూమిలో ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రణాళికలు రూపొందించి క్షేత్రస్థాయిలో సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ భూమి ఉండి పశుపోషక రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు అర్హులని, ఆసక్తి గల రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, సెల్‌ఫోన్ నంబరుతో వివరాలు అందజేస్తే ఫార్మర్ ఐ.డి. కార్డు జారీ చేయనున్నట్లు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నూతన వధూవరులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రాల రవి కూతురు సరస్వతిసంతోష్ వివాహం శుక్రవారం జరిపించగా ఈ వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి,సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, లక్కారం గ్రామశాఖ అధ్యక్షులు మదాసి రమేష్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట మాజీ ఉప సర్పంచ్,బర్ల. రాయగట్టు, చిలువేరీ.నరేష్, రాజబాపు,దొరి సంపత్, గుర్రాల.రాజయ్య,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో బంటియా ఫర్నిచర్ షోరూం ప్రారంభం



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లో నూతనంగా దక్షిణభారతదేశం అతిపెద్ద ఫర్నిచర్స్ రిటైల్ షోరూం ‘బంటియా ఫర్నిచర్’ను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ కార్య నిర్వాహక డైరెక్టర్ అమిత్ బంటియా మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా బంటియా ఫర్నిచర్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 20 కంటే ఎక్కువగా స్టోర్లు ఉన్నాయన్నారు. కరీంనగర్‌లో తమ 23వ షోరూంను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తిరిగి వివిధ తయారీదారుల నుంచి పెద్దమొత్తంలో కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులకు అనువుగా ఉండడంతో పాటు మన్నికైన ఫర్నిచర్‌ను అందించగలుగుతున్నామన్నారు. ఆసియాలోని అతిపెద్ద ఫర్నిచర్ అమ్మకాన్ని చేపట్టిందని, ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లతో కస్టమర్లకు అందించబడతాయన్నారు. వివిధ కొనుగోళ్లపై ప్రత్యేక ఆఫర్లు, బహుమతులు ప్రకటించడం జరిగిందన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన ఫర్నిచర్‌ను అందించడమే బంటియా ఫర్నిచర్ ప్రత్యేకతగా గుర్తింపు పొందిందని తెలిపారు. రబ్బర్ వుడ్, ఎండిఎఫ్, స్టీల్, స్టెయిన్‌లెస్ స్టీల్, గ్లాస్, మార్బుల్‌లలో రూ.6 వేల నుంచి రూ.1.50 లక్షల ధర వరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## ఎస్‌యులో చరిత్ర, టూరిజం విభాగం ఏర్పాటుకు వినతి




**ప్రజాపక్షం/కరీంనగర్:** శాతవాహన విశ్వవిద్యాలయంలో చరిత్ర, టూరిజం విభాగం ఏర్పాటు చేయాలని కోరుతూ చరిత్ర పరిక్షణ సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎస్‌యు ప్రాంగణంలో శాతవాహన వంశ మూలపురుషుడైన శాతవాహనుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో శాతవాహనుడి విగ్రహం ఏర్పాటు చేయడానికి వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ నిర్ణయం తీసుకున్నారని, త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి చరిత్ర, టూరిజం విభాగాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు డా.పోతరవేణి తిరుపతి, వ్యవస్థాపకుడు డా.సందవేని తిరుపతి, కేరళ సెంట్రల్ యూనివర్సిటీ టూరిజం ప్రొఫెసర్ గుజ్జేటి తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు జి.రాజేందర్, టి.పుష్పలత, టి.రమేష్, డా.టి శ్రీనివాస్, డా.ఎ.కుమారస్వామి తదితరులున్నారు.

## భారత మహారాణి అహల్యబాయి హోల్కర్ జయంతి వేడుకలు




**ప్రజాపక్షం/కరీంనగర్:** బిజెపి అసెంబ్లీ కనీనర్ దుబాల శ్రీనివాస్, కరీంనగర్ బిజెపి ఈస్ట్, సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో భారత మహారాణి అహల్య బాయి హోల్కర్ 300వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పలువురిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలకు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై అహల్యబాయికి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. అహల్యబాయి గొప్ప భారత మహారాణి అని కొనియాడారు. తన 30 సంవత్సరాల పాలనలో 70 సంవత్సరాల జీవితంలో కాశీ నుంచి కన్యాకుమారి వరకు 108 శివలింగాలను ఏర్పాటు చేసిందననారు. అంతే కాకుండా కాశీ నుంచి కన్యాకుమారి వరకు 157 ఆలయాలను పునరుద్దరించి విగ్రహ పునః ప్రతిష్ట చేశారని తెలిపారు. విదేశీయులు ధ్వంసం చేసిన ఆలయాలను ఆమె తిరిగి నిర్మించారని, అనేక సత్రాలను ఏర్పాటు చేసిన మహనీయురాలు అని కొనియాడారు. ధాన దర్మాలతో వారసత్వంగా వచ్చిన ఆస్తులను ఖర్చు చేస్తూ నాటి ప్రజల ఆదరణ పొంది మన్ననలను, పూజలను అందుకున్న ఏకైక మహారాణి అహల్య బాయి హోల్కర్ అన్నారు. ఈస్ట్‌జోన్ కన్వీనర్ ఆవుదుర్తి శ్రీనివాస్, సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయి కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, జె.కుమార్, శ్యామల వెంకటరమణ, ఎర్రోజు రఘు, శ్రీరాములు, సురేష్, సందీప్, నరేందర్, పోరెడ్డి శ్రీధర్, మునీందర్, నరేందర్, సాయి, శివ, సాయి, రవీందర్, పాల్‌సింగ్, తేజస్విని, అరుణ తదితరులున్నారు.

## ‘ఉత్తమ్’ ఉత్తర ప్రగల్భాలు మానుకోండి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లాకు ఏడాదిన్నర కాలంలో ఎన్ని నిధులు తెచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్‌ను, కెసిఆర్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తర ప్రగల్భాల మాటలు మానుకోవాలన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ మంత్రులు పదే పదే బిఆర్ఎస్‌ను బదునాం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. కెసిఆర్ మాకెప్పటికీ నాయకుడేనని, ఆయన నాయకత్వం మాకు మార్గదర్శకమన్నారు. తెలంగాణ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించి ఇటీవల సామాజిక మాధ్యమాల్లో ఊహాగానాలు వదంతులేనని తేల్చి చెప్పారు. కవిత సైతం కెసిఆర్ మా నాయకుడేనని చెప్పారని గుర్తు చేశారు. కెసిఆర్ అంటేనే బిఆర్ఎస్, బిఆర్ఎస్ అంటేనే కెసిఆర్ అన్న నినాదంతో పార్టీ నేతలు, కార్యకర్తలు ఏకతాటిపై ఉన్నారన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణలో అధికంగా ధాన్యం పంట పండిందని గొప్పగా ప్రకటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఘనతను తమ ఖాతాలో వేసుకునే ముందు ఆ పంట కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారానే పండిందని గుర్తుంచుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు సర్కారు ఒక్కటై కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నీళ్లు పోలవరంకు మళ్లించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టులో 85 ఫిల్లర్లు ఉంటే రెండు పాక్షింగా దెబ్బతింటే మొత్తం కాళేశ్వరం నిర్వీర్యమైందని, కూలిపోయిందనడం ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని విమర్శించారు. 2014లో రాష్ట్రం సగటున 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేయగా 2023 నాటికి అది మూడు కోట్ల మెట్రిక్ టన్నులకు చేరిందని గుర్తు చేశారు. అది కెసిఆర్ నేతృత్వంలో నిర్మితమైన కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి సైతం ప్రతిపక్షంలా మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం వాడకంలో చుక్కనీరు వినియోగించలేదన్న వాదన పచ్చి అబద్దమన్నారు. ధాన్యం కొనుగోళ్ల జాప్యంతో మొలకెత్తుతూ రంగు మారుతోందని రైతులు ఆవేదన చెందుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. నారాయణపూర్ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ డబ్బులు ఇవ్వలేదన్నారు. మంగపేట, నారాయణపూర్ నిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు బీమాను రెన్యువల్ చేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనమవుతుందన్న ప్రచారాలు అసత్యమని తేల్చిచెప్పారు. బాలాగౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్‌రావు, మాజీ ఎంపిటిసి ద్యావ మధుసూధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి, చిలుక రవీందర్, మధుసూధన్, కర్ర శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## వికసించిన మే పుష్పం



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రకృతి ప్రేమికులను అలరించే మే పుష్పంవిరబూసింది. సాధారణంగా ఏప్రిల్ చివరిలో మొగ్గ తొడిగి మే మొదటి వారంలో పువ్వుగా మారడం ఈ మొక్కకున్న ప్రాధాన్యత. అందుకే ఈ పుష్పాన్ని మే పుష్పం అని పిలుస్తుంటారు. ఈ మే పుష్పం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని బోంపల్లి వెంకటేశ్వర్ రావు ఇంటి ఆవరణంలో మే పుష్పం వికసించింది.అరుదుగా కనిపించే మే పుష్పం శుక్రవారం వికసించింది. ఈ పుష్పాన్ని చూడడానికి చుట్టు పక్కల ఇళ్లవారితో పాటు గ్రామస్తులు అధికంగా తరలి వస్తున్నారు. ఈ పుష్పాన్ని తిలకించడానికి వెంకటేశ్వర్ రావు కుటుంబ సభ్యులు కొద్ది రోజులుగా ఎదురు చూస్తున్నారు. మే పుష్పం అంటే మే నెలలో వికసించే ఒక అరుదైన పుష్పం. దీనిని ఫుట్ బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీ అని కూడా అంటారు. ఇది లిల్లీ జాతికి చెందినది మరియు ఒక్కసారే పూస్తుంది. మే నెలలో విరబూసే ఈ పుష్పం ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది.

# ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్:** రాష్ట్ర ఐటి, ఇండస్ట్రీస్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమాలు కొనసాగాయి. శాత వాహన యూనివర్సిటీ ముందు ఉదయం ఆరుగంట లకే వాకర్స్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అన్ని కార్యక్రమాలలో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మాతాశిశు ఆసుపత్రిలో శ్రవణ్ నాయక్ ఆద్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. మార్కెట్ రోడ్డు వెంకటే శ్వర స్వామి ఆలయంలో దన్నాసింగ్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి కేట్ కటింగ్ చేశారు. ఇందిరా చౌక్ వద్ద కొట్టె ప్రభాకర్ ఆద్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఖార్ఖానగడ్డ వృద్ధాశ్ర మంలో సుమన్ గ్యాస్ట్రో హాస్పిటల్ ఆద్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. సివిల్ ఆసుపత్రిలో కిరణ్ ఆద్వ ర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. కోర్టు చౌరస్తా వద్ద పోతారం సురేందర్ ఆద్వర్యంలో కేక్ కట్ చేశారు. కరీముల్లాషా దర్గాలో ఎండి తాజ్ ఆద్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో యువజన కాంగ్రెస్ నాయకులు ఫహాద్, తాళ్లపల్లి శ్రీకాంత్, గుర్రం వాసు ఆద్వర్యంలో పది మంది యువకులు రక్తదానం చేశారు. నాఖా చౌర స్తాలో సయ్యద్ ఖమ్రొద్దీన్ ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి, సమద్ నవాబ్, చర్ల పద్మ, కర్ర రాజశేఖర్, కాంరెడ్డి రాంరెడ్డి, స్వామి గౌడ్, కాశెట్టి శ్రీనివాస్, అన్ని డివిజన్ల, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ముత్తారం :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ ఆవరణలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్య క్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు శివకు మార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినీత్, మైనార్టీ మండల అధ్యక్షుడు వాజీ పాషా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమార స్వామి, సోషల్ మీడియా ఇన్చార్జి విజయ్ గౌడ్,ఆకోజు అశోక్ చారి, తోపాటు గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ కార్య కర్తల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### గోదావరిఖనిలో

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్ట ణంలోని ప్రధాన చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం 400 మందికి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, సీనియర్ నాయకుడు కాలువ లింగస్వామి, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా, దాసరి విజయ్‌కుమార్, ఈదునూరి హరిప్రసాద్, గుడికందుల రవి, రాహుల్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఐఎన్‌టియుసి ఆధ్వ ర్యంలో సింగరేణిలోని అన్ని గనుల్లో మంత్రి శ్రీధ ర్‌బాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఆర్జీ1 ఏరియాలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఏడున్నర ఏళ్లుగా నిరంతర సామాజిక సేవ కార్యక్రమం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఆ తండా ప్రజలు కూలీ పని చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటు న్నారు. ఆడపిల్లల వివాహాలు జరిపేందుకు తల్లిదం డ్రులు అష్టకష్టాలు పడ్తుంటారు. తల్లిదండ్రుల కష్టాలు, బాధలను చూసిన ఆ తండాకు చెందిన ఓ యువకుడు తన వంతు సాయాన్ని ఆడపిల్లల తల్లిదండ్రులకు అందించాలని భావించాడు. మొదటగా వివాహం జరి గిన ఓ పేద యువతి తల్లిదండ్రులకు రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించాడు. యువతి తల్లిదండ్రుల కళ్లలో ఆనందాన్ని చూసిన అతడు ఇక ప్రతి ఆడపిల్లకు అండగా నిలువాలని భావించాడు. గడిచిన ఏడున్నర సంవత్సరాలుగా ఇలా సామాజిక సేవ కార్యక్రమాలు చేపడ్తున్నాడు. యువతుల వివాహాలకు పెద్దన్నలగా వ్యవహరిస్తూ వేడుకల్లో పాల్గొంటూ అండగా నిలుస్తు న్నాడు. అతడే పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బామ్లానాయక్‌తండా గ్రామ తాజా మాజీ సర్పంచి బదా వత్ రాజునాయక్. తండాను నూతన గ్రామ పంచాయ తీగా ఏర్పాటు చేయడంతో సర్పంచిగా గెలిచినప్పటికి కూడ తన సామాజిక సేవను వదిలిపెట్టలేదు. గ్రామంలో ఏవరి ఇంటిలో ఆడపిల్ల వివాహం జరిగిన ఆ తల్లిదండ్రు లకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నారు. శుక్ర వారం తండాకు చెందిన పేద యువతి అంజలి వివాహం కల్యాణ్‌కుమార్‌తో జరిగింది. అంజలి తండ్రి మరణించగా తల్లి బదావత్ దేవికి డబ్బులు అందజేసి నట్లు రాజునాయక్ తెలిపారు. అందరికి ఆదర్శంగా నిలుస్తున్న బదావత్ రాజునాయక్‌ను తండాలోని ఆడపి ల్లల తల్లిదండ్రులతోపాటు గ్రామానికి చెందిన ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## రాగంపేటలో పౌరహక్కుల దినోత్సవం



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామంలో పౌరహ క్కుల దినోత్సవం నిర్వహిం చారు. తాజా మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో వివక్ష రోజురోజుకూ కొత్త రూపు సంతరించుకుంటుందని, ఉన్నో డికి ఒక న్యాయం లేని వాడికి మరో న్యాయం పరిపాటిగా మారిందన్నారు. సమాజంలోని నిరుపేదలకు చేయూతనివ్వా ల్సిన ప్రభుత్వ యంత్రాంగం వారి ఆస్తులను, హక్కులను హరించడం కంచె చేను మేసిన చందంగా ఉందని మండిప డ్డారు. ఎలాంటి క్రయ విక్రయాలు లేకున్నా రాగంపే టకు చెందిన పేద దళిత మహిళారైతు భూమిని ఇతరుల పేరుపై నమోదు చేయడం తెలంగాణ రెవెన్యూ అధికారు లకు చెల్లుతుందని, తక్షణమే సదరు దళిత రైతు భూమి రికార్డులు సరిదిద్దాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు, ప్రజలు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ముఖ్య అతిథిగా హాజరైన చొప్ప దండి రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దీకొండ రమణ సాయి, మాజీ సర్పంచులు మామిడి లతా రాజేశం, జేరిపోతుల వెంకటయ్య, గ్రామ కార్యదర్శి అనిల్ కుమార పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులున్నారు.

### జమ్మికుంటలో



**ప్రజాపక్షం/జమ్మికుంట:** రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినం సంధర్భంగా జమ్మికుంటలో బ్లాక్‌బి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆద్వర్యంలో శివాలయంలో(బొమ్మలగుడి) అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇలాంటి జన్మ దిన వేడుకలు నిండు నూరేళ్లు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, టిపి సిసి ప్రచార మెంబర్ సాయిని రవి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, అల్లం చంద్రయ్య, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గొట్టె ప్రభుదాస్, నాయకులు బుర్ర కుమార్ గౌడ్, దొంగల భాస్కర్, తిరుపతి శ్రీనివాస్, రాజమౌళి, ముద్దమల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

### మంథనిలో



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని నియోజకవర్గ అభి వృద్ధి ప్రధాత తెలంగాణ రాష్ట్ర ఐటి & పరిశ్రమలు, వాణిజ్య, శాస నసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలను యూత్ కాంగ్రెస్ సూరయ్యపల్లి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.శ్రీధర్ బాబు పుట్టిన రోజు సందర్భంగా సూరయ్యపల్లి గ్రామంలో సేవా, సహకార దృక్ప థంతో మన పర్యావరణ పరిరక్షణకు అంకితమై చెట్లు నాటే ప్రత్యేక కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నూకల బాణయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్య దర్శి నూకల కమల్,మంథని టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు,జిల్లా మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ,ఎన్.ఎస్.యు.ఐమండల అధ్యక్షులు జంజర్ల శైలందర్, ఎక్లాస్ పూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధా రపు నితీష్,టౌన్ కాంగ్రెస్ నాయకులు సతీష్,సూరయ్యపల్లి సీని యర్ నాయకులు రేపాక శ్రీనివాస్,మంథని కర్ణకృష్ణ, జంజర్ల పెద్ద గట్టయ్య,జంజర్ల మల్లేష్, చెరుకుతోట రమేష్, జంజర్ల రాజు,నక్క తిరుపతి, జంజర్ల శంకర్,వరుణ్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొ న్నారు.

### పెద్దపల్లి టౌన్‌లో

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు శుక్రవారం పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు బొంకురి అవినాష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా భూషణవేన సురేష్ గౌడ్, బొంకూరి అవినాష్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో రూపొందించి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి శ్రీధర్ బాబు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు కీరోల్ పోషిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని కొని యాడారు. రాష్ట్రానికి ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులు రాబట్టడంలో మంత్రిగా శ్రీధర్ బాబు సక్సెస్ అయ్యారని కితాబుని చ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్. రాజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, మాజీ సర్పంచ్ తుల మనో హర్ రావు, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, నాయకులు బూతగడ్డ సంపత్, తూముల సుభాష్, పాగాల శ్రీకాంత్, అమ్రేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మస్రత్, ముత్యాల నరేష్, నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్ పూదరి మహేందర్, మసూద్, నదీమ్, జయ ప్రకాష్, గుర్రాల రాజు, దేవనంది దేవ రాజ్, నక్క సతీష్, సల్మాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్థలాల నివాసితులకు పట్టాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ నస్పూర్ :** నస్పూర్ పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట బిజెపి ఆధ్వర్యంలో బాధిత ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బిజెపి నాయకులు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటూ ఇంటి పన్నులు కడుతున్న పేద ప్రజలకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి, పట్టాలు ఇవ్వకుండా పేద ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/మందమర్రి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం వ్యాప్తి పెరిగిందని, సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకు న్యాయం అందేలా చూస్తున్నామని చెన్నూర్ ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి తెలిపారు. మందమర్రి బి వన్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకం గతంలో ఐదు లక్షలు కాగా, ప్రస్తుతం పది లక్షల వరకూ చికిత్స పొందే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తోందని, సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పెద్దఎత్తున ప్రజలకు ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామని, ప్రతి ఒక్కరికి రాజీవ్ యువ వికాసం పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షుడు నెరవట్ల శ్రీనివాస్, గుడ్ల రమేష్, గడ్డం రజని, సంతోష్, నర్సింగ్ పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం



**ప్రజాపక్షం/ తాండూర్ :** తాజా విద్యాసంవత్సరానికి ఉచిత పాఠ్యపుస్తకాలను అన్ని పాఠశాలలకు పంపిణీ చేస్తున్నామని మండల విద్యాధికారి మల్లేశం తెలిపారు. తాండూరు మండల వనరుల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025, 26 విద్యా సంవత్సరానికి సంబంధించి మండలంలోని అన్ని పాఠశాలలకు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉచిత పాఠ్యపుస్తకాలను నేటి నుండి పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాల లోగో ఆవిష్కరణ




**ప్రజాపక్షం / మందమర్రి :** 1975వ సంవత్సరంలో బివి. రామన్ చేతుల మీదుగా ప్రారంభమైన సింగరేణి ఉన్నత పాఠశాల 2025వ సంవత్సరానికి 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్వర్ణోత్సవాల వేడుకల ఏర్పాటుకు లోగోను ఎడ్యుకేషన్ సెక్రటరీ జి. శ్రీనివాసరావు, జిఎం దేవేందర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెక్రటరీ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, 50 ఏళ్ల సింగరేణి పాఠశాల ఒక మహా వృక్షం లాంటిదని, ఇక్కడి నుండి వేల మంది విద్యార్థులు పలు ప్రభుత్వ, సింగరేణి సంస్థలలో ఉన్నతాధికారులుగా స్థిరపడ్డారని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసాన్ని అందించిన సంస్థగా ఇది ప్రఖ్యాతి చెందిందని అన్నారు. స్వర్ణోత్సవాల వేడుకలకు దేశ విదేశాలలో ఉన్న పూర్వ విద్యార్థులు, ప్రస్తుత, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం మాట్లాడుతూ, సింగరేణి పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే సంస్థగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అత్యుత్తమ శిక్షణ కలిగిన ఉపాధ్యాయ బృందం పాఠశాలకు ప్రత్యేక బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సింగరేణి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు బీరం రవి, రోల్ల శ్రీకాంత్, సకినాల రాజు, సమ్మయ్య, సత్యనారాయణ, మణిరాజ్, రమాదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే జైలు శిక్ష తప్పదు



**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** బాల్య వివాహాలు చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా తప్పదని డిసిపిఒ బూర్ల మహేష్ స్పష్టం చేశారు. శుక్రవారం చెడ్వాయి కొత్తగూడెం గ్రామానికి చెందిన మైనర్ బాలికకు బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందడంతో, డిసిపిఒ బూర్ల మహేష్ తన బృందంతో కలిసి అక్కడికి చేరుకొని బంధువులు, కుటుంబ సభ్యులు, కుల పెద్దలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం వల్ల అమ్మాయిల భవిష్యత్తు ఎలా నాశనమవుతుందో, చట్టపరంగా ఎలా ఇబ్బందులు ఎదురవుతాయో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా స్థాయిలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, బాల్య వివాహం చేసిన వారికి నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడంతో పాటు రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించే చట్టం అమల్లో ఉందన్నారు. 2030 వరకు బాల్య వివాహ రహిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నడుపుతున్న కార్యక్రమానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా పని చేస్తోందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్టు సమాచారం ఉంటే వెంటనే 1098 లేదా 112 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ కో ఆర్డినేటర్ బాల ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ రవళి, సూపర్వైజర్ హసీనా, కానిస్టేబుల్ సురేష్, సాయిలత గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



**ప్రజాపక్షం / హాజీపూర్ :** భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం 2025 అమలులో భాగంగా భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ భారీ స్థాయి లో చర్యలు చేపట్టిందని, ఈ క్రమంలో జూన్ 3 నుంచి 18 వరకు హాజీపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సదస్సులను రెండు ప్రత్యేక రెవెన్యూ టీమ్‌ల ద్వారా నిర్వహించబడతాయని, ప్రతి రోజు ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ఆయా గ్రామాల్లో అధికారులు ప్రత్యక్షంగా హాజరై మండలంలోని అన్ని గ్రామాల్లో భూ సమస్యలను పరిశీలిస్తారని తెలిపారు. భూ భారతి 2025లో ఇప్పటికే మీసేవ ద్వారా దరఖాస్తు చేసి ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్నవారిని మినహాయించి, మిగిలిన భూ యజమానుల పట్ల ఈ సదస్సుల్లో దృష్టి సారించనున్నారని, పట్టాదారుల పాస్ పుస్తకంలో లోపాలు, పేరు నమోదు కాని భూములు, విస్తీర్ణంలో తేడాలు లేదా ఇతర భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్న రోజున ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలు లేదా రైతు వేదికల్లో ప్రజలు హాజరై తమ సమస్యల వివరాలతో అర్జీలు సమర్పించాలని, ప్రతీ గ్రామ భూ యజమానులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూముల సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు



**ప్రజాపక్షం / బాన్సువాడ :** దేశంలో రైతాంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతుల కుటుంబాలలో ఆనందం వెల్లి విరుస్తుందని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచి క్యాబినెట్ ఆమోదం పొందినందుకు ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి భాజపా నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను అభివృద్ధి పరిచేందుకు పండించిన పంటలకు కనీస మద్దతు ధర పెంచడం వల్ల వ్యవసాయం పట్ల రైతులకు ఆసక్తి కనబరిచినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిదుర సాయిలు, బిజెపి పట్టణ అధ్యక్షులు కోనాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు ప్రసాద్, రాజు, గంగారాం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి పీఠం విగ్రహ పునః ప్రతిష్టాపన



**ప్రజాపక్షం / బాన్సువాడ :** వర్ని మండలంలోని పాత వర్ని గ్రామంలో త్రి శక్తి పీఠం మహా కాళి మహాలక్ష్మి మహా సరస్వతి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితులు గోవింద శర్మ అర్చకత్వంలో వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతుంది. శుక్రవారం యాగశాల ప్రవేశ కార్యక్రమంతో పాటు పుణ్యాహవాచనం, హోమం కార్యక్రమం నిర్వహించారు. హోమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ సురేష్ బాబా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు గోవింద శర్మ, శ్రీకాంత్ శర్మ, ప్రశాంత్ శర్మ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతీ వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ పనులు పకడ్బందీగా చేపట్టాలని కాగజ్‌నగర్ ఎంపిడిఓ కోట ప్రసాద్ పంచాయతీ కార్యదర్శికి సూచించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం సిబాబు కాలనీని శుక్రవారం ఆయన సందర్శించారు. పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో గమనించి పారిశుధ్య కార్మికులచే డ్రైనేజిలను శుభ్రం చేయించారు. గ్రామంలోని వార్డుల్లో పారిశుద్ధ్యం లోపించకుండా మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, చెత్తా చెదారం లేకుండా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని నివాస ప్రాంతాల్లో ప్రతీ రోజు ప్రణాళిక ప్రకారం పారిశుద్యం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఎంపిడిఓ వెంట కార్యదర్శి మహేష్, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్క పంపిణీ



**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ మండలం ఊట్‌పల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్కును పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేశ్వర్ రావుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెక్కును అందచేశారు. చెక్కు మంజూరు అయ్యేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు టప్పా సాయిలు, భాస్కర్ రెడ్డి, సాయిరెడ్డి, అబ్దుల్ ఖాదర్, తిరుమలేష్, సుమన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## స్వాగత సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/బోధన్ :** పద్మశ్రీ అవార్డు స్వీకరించి మే 31న వరంగల్‌కు వస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు స్వాగతం పలకడానికి జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్వాగత సభను ఎమ్మార్పీఎస్ అనుబంధ శ్రేణులు అధిక సంఖ్యలోహాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు లింబూర్ లక్ష్మణ్ కోరారు. శుక్రవారం సాలూరా మండల కేంద్రంలో ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. జాతీయ అధినేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకి వరంగల్ రైల్వే స్టేషన్‌లో భారీ ఎత్తున ఘనంగా స్వాగతం పలికాలని కోరారు. సమావేశంలోదమ్మన్ సుభాష్, రాజు, లస్మయ్య, సాయి, లాలయ్య పాల్గొన్నారు.

## వ్యక్తిపై గంజాయి కేసు నమోదు

**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ పట్టణం ఉద్మీర్ గల్లీకి చెందిన తాహెర్ అనే వ్యక్తి నుంచి 130గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు పట్టణ సీఐ వెంకట్ నారాయణ తెలిపారు. గంజాయి ని స్వాధీనం చేసుకొని తాహెర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చండి

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రం నుంచి వడ్యాట్, చౌట్‌పల్లి వెళ్లే మార్గమధ్యలో వర్షకాలంలో ముసలమ్మ చెరువు నుంచి వచ్చే నీరు ప్రవహించడంతో వాగుపైన గల చౌటపల్లి వెళ్లే రోడ్డు గత సంవత్సరం అధిక వర్షాలు కురిసినందున రోడ్డు గుంతలమయం కావడంతో వడ్యాట్ తదితర గ్రామాలకు వెళ్లే వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు చెప్పినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు గుండా పగలు రాత్రి ట్రాక్టర్లు, లారీలు, ద్విచక్ర వాహనాలపై ఎంతోమంది రాకపోకలు సాగిస్తారన్నారు. దీంతో పలువురు గుంతల వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది వర్షాల వల్ల రోడ్డు దెబ్బతినడంతో మరమ్మతులు చేశారని, కానీ పనులు నాసిరకంగా జరగడంతో మళ్లీ అక్కడక్కడ గుంతలు పడ్డాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే రోడ్డును బాగు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## పర్యాటక రంగానికి ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి

పార్కు, పక్షుల విహారం కోసం చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధికి చెట్లు నాటడం పచ్చిక బయళ్ళు తయారుచేసి ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని అధికారులు, అటవీశాఖ ప్రయత్నించింది. కానీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరం. గత ప్రభుత్వం కాస్త పట్టించుకొని అందరు అధికారులతో అంచనాలు తయారుచేసి నిధుల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపారు. కానీ ఏమి ఫలితం. ప్రభుత్వాలు మారాయి. పట్టించుకొనే వారు కరువయ్యారు. ఈ ప్రాంత అభివృద్ధి ఎంతో జరిగేది. ఇకనైనా ప్రభుత్వం పట్టించుకోవాలని ఉమ్మడి మండలాల వారు కోరుతున్నారు. ఏకో టూరిజం గురించి అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ వైస్‌ఛైర్మన్, ఎండి సునీత భగవత్, అటవీశాఖ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారి రంజిత్ నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి వికాస్ మీనాలు కలిసి బాల్కొండ మండలంలోని జలాల్‌పూర్, దొంకేశ్వర్ మండలంలో గాదేపల్లి, నందిపేట్ మండలంలో ఉమ్మెడ గ్రామ ప్రాంతాలు పరిశీలన చేశారు. భవనాలు ఎక్కడ నిర్మించవచ్చు చూశారు. ఏకో టూరిజానికి కావలసిన నిధులున్నాయని, త్వరలో పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## రాష్ట్రంలోనే నందిపేట్ మండలం లక్పతి దీదీల ఎంపిక

**ప్రజాపక్షం/నందిపేట్ :** పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలో 80 కుటుంబాల పరిధిలో సభ్యులు లక్పతి దీదీలు అయ్యారు. మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన మంగు లావణ్య, నందిపేట్ గ్రామానికి చెందిన మహ్మద్ అజ్మీర్ బేగంలను ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ శుక్రవారం వారికి అవార్డు అందజేశారు. పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా మొదటి స్థానం పొందింది. కార్యక్రమంలో భాగంగా 806 గ్రామ సంఘాల పరిధిలో 24 వేల 172 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. రెండు లక్షల 54 వేల 614 మంది సభ్యులున్నారు. 56 వేల కుటుంబాలు లక్షాధికారులు అయ్యారని రవిందర్, సాయాగౌడ్ తెలిపారు.

## వసతి గృహాలలో క్రిమి కీటక మందు పిచికారి

**ప్రజాపక్షం/నందిపేట్:** నందిపేట్ మండలంలోని అయిలాపూర్, ఖుదావంద్ పూర్, నందిపేట్ వసతి గృహాలలో, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య మలేరియా శాఖ అధికారుల ఆదేశాల మేరకు క్రిమికీటక నివారిణి ద్రావణాన్ని పిచికారి చేయించినట్టు డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. ఇన్నిరోజులు వసతి గృహాలకు, పాఠశాలకు సెలవులు ఉండడంతో క్రిమికీటకాలు చేరివుంటాయని వాటి నివారణకు ఏసిఎం ద్రావణం పిచికారి చేయించినట్టు హెల్త్ సూపర్‌వైజర్ భాస్కర్ తెలిపారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయంపై ఉన్న శ్రద్ధ కోడెల సంరక్షణ మీద లేదు



**ప్రజాపక్షం/ వేములవాడ:** రాజన్న కోడె మొక్కులు ఎంతో ప్రసిద్ధి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శివాలయాలు ఎక్కడ లేని ఆచారం కోడే మొక్కులు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఉంది. ఆలయానికి సంబంధించిన గోశాలలో సుమారు 1500 కోడేలు భక్తులు సమర్పించినవి ఉన్నాయి. ప్రతి రోజు కోడే మొక్కుల ద్వారా సంవత్సరానికి 20 కోట్లు పైన ఆదాయం వస్తుంది. అటువంటి కోడేలపై ఆలయ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాటి మరణానికి కారణం అవుతున్నారు. ఆలయ అధికారులకు హుండీ లెక్కింపు ఉన్న శ్రద్ధ కోడెల సంరక్షణ మీద లేదు ,భక్తులు ఉచితంగా సమర్పించిన వరిగడ్డి కట్టలు నిన్నటి వర్షానికి తడిసిపోయాయి, గోశాల బురదతో పేరుకు పోయింది, దేనితో నిత్యము కోడేలు మృతి చెబుతున్నాయి వెంటనే యుద్ధ ప్రాతిపదికపై గోశాల మరమ్మతులు చేసి కోడెలను సంరక్షించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావుడి మాండ్ చేశారు.

## వచ్చే నాలుగేళ్లలో నిరుపేదలకు ఇళ్ళు



**ప్రజాపక్షం /మల్యాల :** వచ్చే నాలుగేళ్లలో ప్రతి నిరుపేద కి ఇల్లు నిర్మించి ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే మేడి పెల్లి సత్యం హామీ ఇచ్చారు.మల్యాల మండల కేంద్రంలో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ మంజూరీ పత్రాల కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్యాల మండలం దాదాపు గా 406 నిరుపేద కుటుంబాలకు ఇల్లు మంజూరు చేశామని,వాటిని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారుల్లో అత్యంత నిరు పేదలను మాత్రమే ఎంపిక చేశామని, ఈ ఎంపికలో ఎలాంటి పైరవీలకు,రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా ఎంపిక చేశామని ఆయన తెలిపారు.ఇళ్ళ నిర్మాణాన్ని 45 రోజుల్లో గా ప్రారంభించాలని,నిర్మాణం జరిగే కొద్ది బిల్లు లు వస్తాయని,బిల్లు ల కోసం ఏ కార్యాలయాల చుట్టు తిరగవలసిన అవసరం లేదని అని ఆయన అన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న వారికి మహిళా సంఘాల ద్వారా రుణ సహాయానికి చొరవ చూపాలని ఎంపిడివో కు సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లత,ప్రత్యేక అధికారి శ్రీనివాస్,తహశీల్దార్ వసంత ,ఎంపిడివో స్వాతి,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి,రామలింగ రెడ్డి,ఆది రెడ్డి,అనంతరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మి రెడ్డి,చారి,శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం




**ప్రజాపక్షం/ ముస్తాబాద్:** సిఐటియు 55 వ ఆవిర్భావన దినోత్సవం గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు ప్రధాన కూడలిలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు చాలీచాలని జీతం జీతాలు చెల్లించి 18 గంటల పని విధానాలతో కార్మికులను బానిసలుగా చేస్తున్న క్రమంలో కార్మికుల హక్కుల కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసి కార్మికుల హక్కులు సాధించుకున్న రోజుది 1970 మే 30 తారీఖున ఏర్పాటు అయిన సిఐటియు ఎర్ర జెండాని ఆవిర్భావన కొనసాగించుకుంటున్న కార్మికులు ఐక్యత పోరాటంతోనే కార్మికుల హక్కులు నెరవేరుతాయి అని అన్నారు బానిస బతుకుల నుంచి విముక్తి కోసం నిలిచిన జెండా ఎర్ర జెండాగా అమరవీరుల త్యాగాలని స్మరించుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తో కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్న కార్మిక వర్గాన్ని ఐక్యత పోరాటంగా నడపాలని అన్నారు మనిషికి చావు ఉంటుంది కానీ ఎర్ర జెండాకి చావు లేదన్నారు కార్మికుల హక్కుల కోసం ప్రతి కార్మికుడు కార్మికురాలలో అనుక్షణం పుట్టే జెండా ఎర్ర జెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో లోకిని శ్రీనివాస్, పల్నాటి బాబు, భిక్షపతి, లక్ష్మణ్, రమేష్ సుధాకర్, మల్లయ్య పాల్గొన్నారు.

## నవనాథపురం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక




**ప్రజాపక్షం/ఆర్మూర్ :** పట్టణంలో గల ప్రెస్‌క్లబ్ భవనంలో శుక్రవారం నిర్వహించిన నవనాథపురం ప్రెస్‌క్లబ్ నూతన కమిటి ఎన్నికలను ఎన్నికల అధికారులు సుంకరి గంగామోహన్, యమ్మాజీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్ష స్థానం కోసం బరిలో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ వేయగా భారీ మెజార్టీతో సంజీవ్ పార్డెమ్ గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా గంధం చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా తమ్మి వినోద్, సంయుక్త కార్యదర్శిగా ముఖేష్, కోశాధికారిగా లిక్కి శ్రావణ్ కుమార్ ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలకు వంద శాతం ఓటింగ్ జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సంజీవ్ పార్డెమ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డితో కలిసి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క క్లబ్ సభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. గెలుపోటములు పక్కన పెట్టి ప్రెస్‌క్లబ్ సంఘటితానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రెస్‌క్లబ్ అభ్యున్నతికి నూతన కార్యవర్గం నిబద్ధతతో కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా గెలుపొందిన కార్యవర్గ సభ్యులకు పలువురు పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సందీప్ నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన నవనాథపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు.

## సెంట్రల్ లైటింగ్ పనుల పురోగతిని పర్యవేక్షించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనుల పురోగతిని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ పనుల నిర్మాణంలో జాప్యం వల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను సైతం ప్రజా ప్రభుత్వంలో చెల్లించామన్నారు. కావున వెంటనే పనులలో వేగం పెంచాలని సూచించారు. రాబోవు రోజుల్లో చొప్పదండి మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో ముందు వరుసలో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పరామర్శలు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన ఏఎంసీ చైర్మెన్ సబేరాబేగం తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని సింగిల్విండో చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్‌డైరక్టర్ వర్సకృష్ణహరి పరామార్శించి ఓదార్పు నింపారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు గౌస్‌తో మాట్లాడారు. రాగట్లపల్లి గ్రామానికి చెందిన మాందాటి రాములు(రైతు) హఠన్మరణం చెందగా వారిని సముదాయించారు.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సహాయం అందేల ప్రయత్నిస్తామన్నారు.నర్సింహారెడ్డి,మందాటి రాము,సతీష్,ఉన్నారు.

## వాల్మీకి బోయ సంఘం ఎన్నిక

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో వాల్మీకి బోయ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. వాల్మీకి బోయ గ్రామ అధ్యక్షులుగా ముస్కుల సారయ్య,ఉపాధ్యక్షులుగా బోగి మల్లయ్య, కోశాధికారి మీనుగు రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలలో వాల్మీకి బోయ కులస్తులు ఉన్నారు.

## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** రాష్ట్ర ఐటి, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినం సందర్భంగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, మీస రాజయ్య, మ్యాదడ తిరుపతిరెడ్డి, బండి మల్లయ్య, గురుకుంట్ల స్వామి, తదితరులున్నారు.

## చురుకుగా సాగుతున్న ఆరుతడి పంటల విత్తడం

**ప్రజాపక్షం/నందిపేట్:** అనుకున్న దానికంటే ముందుగానే నైరుతి ఋతుపవనాలు రావడం వర్షాలు పడడం రైతులకు వరం అయింది. నందిపేట్ మండలంలో గాదెపల్లి, నూత్‌పల్లి, సిర్పూర్, అన్నారం, దొంకేశ్వర్ తదితర గ్రామాలలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. ఈ గ్రామాలలో రైతులు ముందుగానే నల్లమట్టి, సేంద్రియ ఎరువులు చల్లి కలియదున్నుతు చదును చేస్తున్నారు. ఈ గ్రామాలలో పసుపు, మొక్కజొన్న, సోయా వేసు బిజీగా ఉన్నారు. చాలా గ్రామాలలో పంట భూములు ఆరుతడి పంటలకు అనుకూలంగా ఉన్నాయి. అందుకే రైతులు రోహిణి కార్తె కు తొలకరి జల్లులు పడగానే పసుపు, సోయా, మొక్కజొన్న వేస్తారు. రైతులు ఈ పనులలో తీరిక లేకుండా బిజీగా ఉన్నారు. రైతులు విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలని మండల వ్యవసాయాధికారిణి జ్యోత్స్న భవాని సూచించారు.

తహసీల్దార్‌ను సన్మానించిన

## మీసేవా నిర్వాహకులు



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ తహసీల్దార్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎం. మధుకర్‌ను కాగజ్‌నగర్ మీసేవా యూనియన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కాగజ్‌నగర్ మీసేవా నిర్వాహకులు తహసీల్దార్ మధుకర్‌ను మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తహసీల్దార్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మీసే యూనియన్ అధ్యక్షులు తన్నీరు కిరణ్ కుమార్, ఉపాధ్యాక్షులు రామరావు, తూడురు ప్రవీణ్, జుబేర్, గణపతి బిస్వాస్, హన్మంతు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బోరేగాం ఘటనపై ప్రభుత్వం స్పందించాలి..

పలు సంఘాల నాయకుల డిమాండ్ ..

బైంసా-బాసర జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టిన అంబేద్కర్ వాదులు..



**ప్రజాపక్షం/ముధోల్:** మండలంలోనిబోరెగాం గ్రామంలో ఇటీవల బుద్ధుని విగ్రహం తొలగింపు ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలో దళిత సంఘాల నాయకులు,అంబేద్కర్ వాదులు బోరేగాం గ్రామంలో తొలగించిన బుద్ధుని విగ్రహం పున ప్రతిష్టించాలనికోరుతూ బైంసాబాసర జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు.వాస్తవానికి ఘటన జరిగిన తరువాత న్యాయాన్ని కోరుతూ చలో బోరేగాం కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగింది.ఐతే బోరేగాం గ్రామంలో నిరసన తెలిపితే అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశాలు ఉన్నందున 144 సెక్షన్ విధించారు. దాంతో ముధోల్ లో నిరసన తెలిపారు.రాస్తారోకో నిరసన కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపారు.అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ మాల విద్యార్థి సంఘ నాయకులు,కుల నిర్మూలన సంస్థ నాయకులు మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.వీరు చేసిన రాస్తారోకోతో ఇరు వైపుల సూమారు 2 కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచింది.కలెక్టర్ వచ్చి బుద్ధుని విగ్రహం పునఃప్రతిష్టిస్తామని హామీ ఇచ్చే వరకు నిరసన తెలుపుతామని రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధుని విగ్రహం ప్రభుత్వ భూమిలో శాంతియుతంగా ప్రతిష్టించిన వారిపై దాడులు చేయడమే కాకుండా,మహిళలపై కూడా అమానుషంగా దాడులు చేసిన ఘటన తీవ్రంగా బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు.అమాయకులైన కొందరు మాల సమాజ వ్యక్తులపై పోలీసు కేసులు పెట్టి నిర్బంధించడం తమను కలచివేస్తుందని న్యాయం చేయాల్సిన అధికారులు తమపై మొండి వైఖరి చూపడం సరికాదని వాపోయారు. ఘటన జరిగిన రోజునుండి అధికారులను కలుస్తున్న ఎలాంటి న్యాయం చూపలేరని పెల్లడించారు. నిరసన ఆపి శాంతియుతంగా చర్చలు జరుపుదామని ఎస్పీ జానకి షర్మిల తెలిపిన నిరసనకారులు జిల్లా కలెక్టర్ వచ్చి బుద్ధుని విగ్రహాన్ని పున ప్రతిష్టిస్తామని హామీ ఇస్తేనే నిరసన ఆపుతామని స్పష్టం చేశారు.దాదాపు 5 గంటల పాటు జాతీయ రహదారిని నిర్బందించి రాస్తారోకో చేశారు.గత కొన్ని రోజులుగా చేస్తున్న ప్రచరంతో ముందసు చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగానే కాకుండా, ముఖ్యంగా ముధోల్ మండలంలోని ప్రతి గ్రామంలో గట్టి పోలీసు బందోబస్తును చేపట్టారు. రాబోయే సోమవారం రోజు బుద్ధుని విగ్రహం తొలగించిన చోట అవిష్కరణ కార్యక్రమంలో బౌద్ధ పతాకాన్ని ఆవిష్కరించుకోవచ్చని హామీని ఇచ్చారు. దీంతో గ్రామస్తులు, నిరసనకారులు రాస్తారోకోను విరమించారు. తదనంతరం బుద్ధుని కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వమే నిర్మిం చి ఇస్తుందని భరోసా ఇచ్చారు. కుల నిర్మూలన వ్యతిరేక పోరాట సమితి, దళిత సంఘాల నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## జిల్లా యంత్రాంగంపై తక్షణ చర్యలు..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ముధోల్ మండలంలోని బోరెగాం గ్రామంలోని సర్వే నంబరు 249లో ఇటీవల కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సమాచారాన్ని అందుకున్న రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి,సంబంధిత భూమి హద్దులను గుర్తించారు.అనంతరం ఆ అక్రమ ఆక్రమణలను తొలగిస్తూ,అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ ఘటన నేపథ్యంలో రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని జిల్లా యంత్రాంగం నియమించింది. ప్రస్తుతం ఆ కమిటీ విచారణ కొనసాగిస్తున్నది. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా నివారించేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతోంది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,ప్రజలు ఎవరూ అసత్య ప్రచారాలు పుకార్లను నమ్మవద్దు. ఎక్కడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాము అని స్పష్టం చేశారు.

సారంగాపూర్ మార్కెట్లో

## రైతుల ఆందోళన..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో జొన్నల రైతుల ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా గత పది నుంచి 15 రోజులు జొన్నలు మార్కెట్కు తీసుకువచ్చిన మార్కెట్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తీరా టైం అయిపోయిందని అంటూ జొన్నలు కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ రామ్ కిషన్ రెడ్డి వారికి మద్దతుగా మార్కెట్ సందర్శించి అండగా నిలబడ్డారు.రైతులు జొన్నలు కొనకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల దిగ్బందనంలో బొరేగాం..

ఛలో బొరేగాంతో గ్రామంలో ఉత్కంఠ..



**ప్రజాపక్షం / నిర్మల్ / ముధోల్ :** ముధోల్ మండలంలోని బొరేగాం గ్రామంలో ఇటీవల బుద్ధ పౌర్ణమి సందర్భంగా పలువురు దళిత సంఘాల నాయకులు ప్రభుత్వ స్థలంలో బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్టించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.నాడు పోలీసు బందోబస్తు ఆధ్వర్యంలో అధికారులు విగ్రహాన్ని తొలగించారు.ఈ సందర్భంగా తొలగించిన విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు శుక్రవారం చలో బోరేగాం నాకు పిలుపునిచ్చారు.దీనితో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు చలో బొరేగాం కార్యక్రమంపై బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి దళిత సంఘాల నాయకులు.గ్రామానికి భారీ సంఖ్యలో తరలివస్తారని సమచారం మేరకు ఉదయం నుండి పోలీసులు బందోబస్తును నిర్వహించారు.గ్రామానికి వేళ్లే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత పంపించారు.సమస్య తీవ్రత సున్నితం కావడంతో స్వయంగా ఎస్పీ జానకి భద్రత ఏర్పాటును పర్యవేక్షించారు.బొరేగాం మీదుగావెళ్లి వాహనాలను దారి మళ్లించారు.ముధోల్ నుండి అబ్దుల్లాపూర్ వైపు వెళ్లే వారిని తరోడా,చించాల, ఎడ్బీడ్, ఎడ్బీడ్ తండా మీదుగా వెళ్లాలని పోలీసులు సూచించారు. శాంతిభద్రతల నేపథ్యంలో వాహనదారులు వ్యవసాయదారులు సహకరించాలని పోలీసులు కోరారు.భద్రత కోసం సిఐలు, ఎస్ఐలు, పోలీసులు దాదాపు 200 మంది సిబ్బంది గ్రామానికి ఉదయమే చేరుకున్నారు. మహిళ పోలీసులు సైతం తరిలివచ్చారు.

భవన నిర్మాణ దశలో ఉండగానే ఎలాంటి అనుమతులు లేకుండా

## అడ్మిషన్లు తీసుకుంటున్న వాటిపై చర్యలు

సిబిఎస్సీ పాఠశాల అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం : ఏఐఎస్ఏ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** భవన నిర్మాణ దశలో ఉండి అనుమతులు లేకుండా సిబిఎస్సీ పాఠశాల అంటూ అక్రమంగా అడ్మిషన్లు తీసుకుంటున్న వాటిపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల అన్నారు. నగరంలో కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో శ్రీ చైతన్య సిబిఎస్ఈ పాఠశాల అంటూ ప్రెసిడెన్సీ ఆరావళి సిబిఎస్ఈ అంటూ భవన నిర్మాణ దశలోనే ఉండగానే విద్యార్థుల తల్లిదండ్రులకు మోసపూరిత ప్రకటనలు చేస్తూ మాయమాటలు చెప్పి అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్నారు. వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా జ్వాల మాట్లాడుతూ శ్రీచైతన్య సిబిఎస్ఈ ప్రెసిడెన్సీ ఆరావాళి క్యాంపస్ నిర్మాణ దశలోనే ఉండి విచ్చలవిడిగా హోడింగ్‌లు, ప్రకటనలు కరపత్రాలు రకరకాల కలర్లతో ఏర్పాటు చేసి మాకు సిబిఎస్ఈ అనుమతులు ఉన్నాయంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వారి వద్ద నుండి అడ్మిషన్లకు పాల్పడుతూ జనాలను మోసం చేయటం జరుగుతుందన్నారు. కార్పోరేట్ శ్రీచైతన్య గతంలో కూడా ఎన్నో అక్రమాలకు పాల్పడిందని విద్యాశాఖాధికారులు చర్యలు కూడా గతంలో తీసుకోవటం జరిగిందన్నారు. ఇన్నిసార్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై జిల్లా విద్యాశాఖ అధికారి మాత్రం ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని ఒక వేళ అనుమతులు ఇస్తే వారు అనేకమైన ఇబ్బందులు గురి చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడటం జరుగుతుందన్నారు. నిర్మాణ దశలో ఉన్న బిల్డింగ్‌లలో అనుమతులు ఇస్తే ఊరుకోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు.

## నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి రైతు వ్యతిరేకి..

మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆరోపణ..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యానికి నిర్మల్ ఎమ్మెల్యే,బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దే బాధ్యత అని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.నిర్మల్ లోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,మహేశ్వర్ రెడ్డి రైతు వ్యతిరేకిగా మారారని ఆయన దుయ్యబట్టారు.మహేశ్వర్ రెడ్డి కేవలం కమిషన్ల కోసమే ధాన్యం కొనుగోలులో జాప్యం జరిగేలా చూస్తున్నారు అని ఇంద్రకరణ్ రెడ్డి ఆరోపించారు.మహేశ్వర్ రెడ్డి ఇంట్లో ఏసీబీతో దాడులు చేయిస్తే నోట్ల సంచులు బయటపడతాయని ఆయన ధ్వజమెత్తారు.చెక్ డ్యామ్ కూల్చివేతపై విమర్శలు రాబోయే వర్షాకాలంలో కాలనీలు మునుగుతున్నాయన్న నెపంతో చెక్ డ్యామ్ ను ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు.చెక్ డ్యాం కూల్చివేతపై న్యాయ నిపుణులతో సమీక్ష నిర్వహించిన అనంతరం కోర్టును ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు.

**పామాయిల్ ఫ్యాక్టరీ అంశంపై నిలదీతః**

పామాయిల్ ఫ్యాక్టరీ రాకండా అడ్డుకున్న మహేశ్వర్ రెడ్డి ఇప్పుడు పామాయిల్ గెలను ఎలా పట్టుకుంటాడని ఇంద్రకరణ్ రెడ్డి నిలదీశారు.ఇది ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.

ఆలయాల అభివృద్ధికి

## కౌలు నిధుల నుంచి విరాళం ఇవ్వాలి

రాణా కలాన్ రైతులు

**ప్రజాపక్షం/ఎడపల్లిః** ఎడపల్లి మండలం జాన్కంపేట్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ భూముల కౌలుకు వేలం కోసం నిర్వహించిన వేలం పాట శుక్రవారం వాయిదా పడింది. ఈ మేరకు రాణా కలాన్ గ్రామంలోని పలు ఆలయాల అభివృద్ధికి ఆలయ భూముల నుంచి కౌలు ద్వారా వచ్చిన నిధుల నుంచి ఎంతోకొంత విరాళాలు మంజూరు చేయాలని గ్రామ కౌలు రైతులు కోరారు. ప్రతిఏటా ఆలయ భూములను కౌలు చెల్లిస్తున్నామని, తమ గ్రామం నుంచి కౌలు ద్వారా పెద్ద మొత్తంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి ఆదాయం వస్తుందన్నారు. తాము ప్రతిఏటా కౌలు చెల్లిస్తున్న ఇప్పటి వరకు విరాళాల గురించి అడగలేదున్నారు. కాని ఈ సంవత్సరం నుంచి గ్రామంలో పలు దేవాలయాలకు అభివృద్ధికి కొంత నిధుల ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. ఆలయాల అభివృద్ధికి కౌలు ద్వారా వచ్చిన నిధులు కొంత కేటాయించాలని డిమాండ్ చేస్తూ భూముల కౌలు వేలం పాటను రైతులు బహిష్కరించారు. గ్రామ రైతుల డిమాండ్‌ను దేవాదాయ శాఖ జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్తామని, అధికారుల ఆదేశాలు వచ్చిన తరువాతనే వేలం పాట తేది ప్రకటిస్తామని ఎండోమెంట్‌జ ఇల్లా ఇన్స్‌స్పెక్టర్ బి.కమల తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి వేణు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ రఘు, రాణాకలాన్ రైతులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుకోవాలని వేధింపులకు పాల్పడుతున్న

## యువకునిపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/ఎడపల్లిః** 2024 మే నెలలో స్నాప్ చాట్ ద్వారా పరిచయమైన వ్యక్తి నుంచి వేదింపులు ఎదుర్కొంటున్న మల్యాల శ్రీజ అనే యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు ప్రకారం.. కనుకుంట్ల ప్రశాంత్ అనే వ యక్తి స్నాప్‌చాట్‌లో పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారిందని, ఆ తరువాత ఇద్దరూ వివాహం చేసుకోవాలని నిర్ణయించుకొని ఫిబ్రవరి 4న నిశ్చితార్థం చేసుకున్నారని తెలిపారు. నిశ్చితార్థం అనంతరం ప్రశాంత్, శ్రీజ నివాసానికి వ్చి అమెకు మొబైల్ ఫోన్ బహుమతిగా ఇచ్చి వారి ఫోటోలను అందులో బందించాడని, ఆ తరువాత వారిద్దరూ వీడియో కాల్ సంబాషణలు చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొంది. ప్రశాంత్ మొబైల్ ఫోన్‌లో శ్రీజ వ్యక్తిగత ఫోటోలు ఉన్నాయని ఆమె తెలిపింది. కనుకుంట్ల ప్రశాంత్ తనను అసభ్యకరమైన భాషలో వేధిస్తున్నాడని, దుర్భాషలాడుతున్నాడని, తన కుటుంబ సభ్యులనుకూడా వేధిస్తున్నాడని శ్రీజ ఆరోపించింది. ప్రశాంత్ తన ఇన్‌స్టాగ్రామ్ సోషల్ మీడియా ఖాతాను హ్యాక్ చేసి, వారి వ్యక్తిగత ఫోటోలను ఆప్‌లోడ్ చేశాడని ఆమె పేర్కొంది. ప్రశాంత్ వేధింపుల కారణంగా అతనితో వివా హం రద్దు చేసుకోవాలని శ్రీజ నిర్ణయించుకుంది. అయితే ప్రశాంత్ మే 12న తన ఇన్‌స్టాగ్రామ్ సోషల్ మీడియా ఖాతాలో వారి ప్రైవేట్ ఫోటోలను అప్‌లోడ్ చేశాడని, తనను వివాహం చేసుకోకపోతే చంపేస్తానని బెదిరించాడని శ్రీజ పోలీసులకు తెలిపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పూర్తి స్థాయిలో ధాన్యాన్ని తరలిస్తాం

## రైతులు ఆందోళన చెందవద్దు

### జిల్లా అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం, తొర్రూరు :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేసి నిల్వ ఉన్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో తరలిస్తామని రైతులు ఆందోళన చెందవద్దని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మాపురం, మాటేడు, దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల, నర్సింహులపేట మండల కేంద్రాల్లో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి కేంద్రాల నిర్వాహకులు, రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో కేవలం 200మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఉందని, శుక్రవారం సాయంత్రం లోపు మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. మాటేడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని తరలించి లారీల్లో లోడు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇక్కడ కూడా శుక్రవారం సాయంత్రం లోగా పూర్తిస్థాయిలో ధాన్యాన్ని తరలించడం జరుగుతుందన్నారు. కుమ్మరికుంట్ల గ్రామంలో ధాన్యాన్ని లారీలకు షిఫ్ట్ చేయడం జరుగుతుందన్నారు. నర్సింహులపేట మం డల కేంద్రంలో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, రవాణాలో కొంతజాప్యం ఉన్నందున సంబంధిత కాంట్రాక్టర్లతో, రైస్ మిల్లర్లు, హమాలీలతో సంబంధిత రైతులు ఆకు తోట రఘుపతి, బొమ్మశెట్టి వెంకన్న, భూక్య సూక్య, తోట సురేశ్, జాటోతు శ్రీను, తండబోయిన వెంకన్నలతో మాట్లాడుతూ పరిస్థితులు వివరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీలను సమకూర్చారు. సాయంత్రంలోపు ఈకేంద్రంలో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని చెప్పారు.

### అధికారుల తీరుపై ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు....

ధాన్యం సేకరణ, రవాణాపై అధికారులు ఎప్పటికప్పుడు తీసుకుంటున్న చర్యలను స్వయంగా చూసిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం, శనివారం వర్షాలు పడే అవకాశం ఉన్నందున తగిన విధంగా ధాన్యం కేంద్రాల నిర్వాహకులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారులు, యంత్రాంగం ధాన్యం కొనుగోళ్లపై నిమగ్నమై ఉందని, రైతులు ఎలాంటి భయాందోళనకు చెందాల్సిన అవసరం లేదన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్‌లో సంప్రదించాలని కోరారు. ధాన్యం కేంద్రాల్లో టార్పాలిన్స్, గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్స్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్‌కుమార్, డీఎం సివిల్ సప్లయి కృష్ణవేణి, తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత చెడు మార్గాన్ని విస్మరించాలి

### పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** యువత చెడు మార్గాలను విస్మరించి క్రీస్తును అనుసరించి తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని వర్ధన్నపేట ఎన్ఐసిజీవో పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేందంలోని ఎన్ఐసిజీవో చర్చిలో యూత్ ఫస్టివల్ నిర్వహించారు. ఈ యూత్ ఫస్టివల్ కు మినిస్ట్రీ యూత్ స్పీకర్స్ అభిషేక్ చాకో, జెర్మియా ఫబ్, థామస్, టామ్ లు ముఖ్యఅతిథిలుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ మాట్లాడుతూ యువత ప్రయాణించాల్సిన మార్గం, దేశాభివృద్ధిలో యువత యొక్క పాత్ర అనే అంశాలపై యూత్ ఫస్టివల్ లో వివరించారు. యువత చెడుమార్గంలో నడవకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని సూచించారు. చెడు వ్యసనాలను విస్మరించి మంచి సంకల్పంతో జీవిస్తూ సమాజ సేవలో గుర్తింపు పొందాలన్నారు. సన్మార్గంలో నడిచేందుకు క్రీస్తు బోధనలు అనుసరించి సన్మార్గంలో అనుసరించాలని అన్నారు. నేటి యువత దేశాభివృద్ధి కోసం ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. మద్యపానం, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో కొండేటి వెంకటేశ్వర్లు, సిలువేరు ఆనందం, కొండేటి కుమారస్వామి, గాయల సుమన్, కొండేటి దీవెన్, టైసన్, సతీష్ పాల్, అభిలాష్, పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### మండల ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ నిమ్మల మనోహర్

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి:** ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండల ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ నిమ్మల మనోహర్ డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం మండల ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ నిమ్మల మనోహర్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆరు గ్యారెంటీలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం జరిగింది అని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమకారులకు కమిటీని ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు జారీ చేసి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించి, తెలంగాణ సాంస్కృతిక విభాగంలో 1000 ఉద్యోగాలు కల్పించి, తెలంగాణ ఉద్యమకారులకు జార్ఖండ్ రాష్ట్ర తరహాలో ప్రతి ఉద్యమకారుడికి 25 వేల పెన్షన్ కల్పించే విధంగా చేయాలని, అంతేకాకుండా



తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత రైల్వే ,బస్సు పాస్, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుల కుటుంబ పరిస్థితి అగామ్య గోచరంగా మారిందని, వారి ఆరోగ్య పరిస్థితులు కూడా విషమిస్తున్నాయని, అందుకే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తమ వైఖరిని ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూపాక శ్రీనివాస్, పుట్ట ప్రతాప్, మర్రి అమరేందర్, చదరం రాధమ్మ, చదిరం ఎల్లమ్మ, పల్లె సమ్మక్క,ముద్ర కోళ్ల శాంతమ్మ ,పోతుర బోయిన వజ్రమ్మ, గుగులోతు కమలాబాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం, తొర్రూరు :** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని హనుమాండ్ల రాజేందర్‌రెడ్డి, ఝాన్సీరెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు, అజరా హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తొర్రూరులో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు ఫౌండర్, చైర్ పర్సన్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం కొనసాగుతుందన్నారు. ఈ శిబిరాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. ఈ శిబిరంలో అనేక విభాగాల్లో ప్రముఖ వైద్యులు తమ సేవలు అందిస్తారని చెప్పారు. ముఖ్యంగా జనరల్ మెడిసిన్, షుగర్, బీపీ, ఈసీజీ, థైరాయిడ్, గర్భిణీస్త్రీల ఆరోగ్య పరీక్షలు, పిల్లల వైద్యం, కంటి పరీక్షలు, ఉచిత కళ్లద్దాల పంపిణీ, చర్మ, నరాల సంబంధిత వైద్యం, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు వీలుంటుదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.మండల అధ్యక్షుడు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు మృధుస్వభావి,తన తండ్రి ఆశయ సాధన కోసం పరితపించే నాయకుడు,కక్ష సాధింపు రాజకీయాలు చేయకుండా ప్రజాసేవ లక్ష్యంగా కొన్ని దశాబ్ధాలుగా ప్రజాసేవా చేస్తున్న శ్రీధర్ బాబు భవిష్యత్‌లో తన సేవాలను మరింత విస్తరింప చేస్తూ రాజకీయంగా ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి బండి రవిందర్,నాంపెల్లి వీరేషం,బండ శ్రీకాంత్,పెరుమాండ్ల క్రాంతి,కత్తి సంపత్,కోయ్యల చిరంజీవి,దొంతుల శ్రీనివాస్,వంగ నరేష్ తదితరులు పాల్గోన్నారు.



## ఇసుక మేటలు అక్రమార్కులకు కాసులు

(మొదటి పేజీ తరువాయి)

తవ్వకాలు జరుపుతుండడంతో భూ గర్భజలాలు అడుగంటిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే.

### వేలల్లో కౌలు.. లక్షల్లో వసూలు

ఇక కౌలు ధర తక్కువగా చెల్లించి అనుమతి వచ్చిన తర్వాత క్వారీల్లో ఇసుక అమ్ముకొని కాంట్రాక్టర్లు లక్షల్లో ఆదాయం పొందుతున్నారు. ఇసుక మేటల తొలగింపు పేరుతో నిర్వహించే క్వారీకి అనుమతి వచ్చిన తర్వాత టీఎస్ఎండీసీ ద్వారా ఇసుక అమ్మకాలు కొనసాగుతాయి. రైతుల పేరుతోనే అనుమతి పొందినా తర్వాత కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యం. పేరుకే రైతు, అంతా కౌలుదారులదే పెత్తనం, రైతుల తరఫున కాంట్రాక్టర్లు యంత్రాలను సమకూర్చుతారు. క్వారీ నడిచే సమయంలో కాంట్రాక్టర్లు, అధికారుల మధ్యే లావాదేవీలు నడుస్తుంటాయి. లారీకి లోడింగ్‌కు చార్జీలు అదనమంటూ వసూలు చేస్తున్నట్లు సమాచారం క్వారీల్లో ఉన్న ఇసుక నాణ్యతను బట్టి కాంట్రాక్టర్లు కోట్లల్లో డబ్బులు సంపాదిస్తున్నారు. ఇలా అక్రమంగా డబ్బు సంపాదించే అవకాశం ఉండడంతో కాంట్రాక్టర్లు, పెట్టుబడిదారులు ఇసుక క్వారీలు పొందేందుకు పోటీ పడుతున్నారు.

### టేకులగూడెం ఇసుక క్యారీలో అవకతవకలు తహాసిల్దార్‌కు వినతి పత్రం

సిపిఐ (ఎం), బిఆర్ఎస్ వాజేడు మండల పార్టీలు ఉమ్మడిగా తహాసిల్దార్ కి ధర్మారం పట్టా ల్యాండ్ ఇసుక ర్యాంపు పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అనుమతి పొందిన సర్వే నెంబర్లు కాకుండా వాటి పేరు మీద గోదావరి నుండి ఇసుక తరలింపుకు పాల్పడుతున్న అక్రమార్కులపై అనుమతి పొందిన సర్వే నెంబర్లు భూమి పూర్తిగా గోదావరి ఒడ్డుపై ఉన్నందున ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి ఇసుక ర్యాంపు నిర్వహిస్తూ మండల సహజ వనరులను కొల్లగొడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న గుత్తి దారులపై చర్యలు తీసుకోవాలని ర్యాంపును నిలుపుదల చేయాలని సిపిఐ (ఎం), బీఆర్ఎస్ పార్టీల తరఫున తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. లేనియెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## డిఎంహెచ్ఒ కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర హెల్త్ డైరక్టర్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయాన్ని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర డైరక్టర్ బి రవీందర్ నాయక్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన డీఎంహెచ్‌వో, ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని జాతీయ కార్యక్రమాలను సమీక్షించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాను అన్ని ప్రోగ్రాంలలో మొదటి స్థానంలో ఉంచాలన్నారు. సీజన్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎటువంటి వ్యాధులు ప్రభలకుండా ఫీవర్ సర్వేలను ఆశాలు, ఏఎన్ఎంల ద్వారా నిర్వహించాలన్నారు. డీఎంహెచ్‌వో సబ్‌సెంటర్‌లను సందర్శించి తగు సూచనలను వారికి అందిస్తూ జిల్లాను మంచి స్థానంలో ఉంచాలన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నకిలీ విత్తనాలు రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు యాసంగి వరి ధాన్యం బోనస్ వెంటనే వేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కూనూరు గ్రామంలో రైతు సంఘం గ్రామ కార్యదర్శి సాగ శ్రీను అధ్యక్షతన సమావేశం జరుగగా సోమయ్య మాట్లాడుతూ నకిలీ విత్తనాలు వచ్చే ప్రమాదం ఉందని, రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని కావున అధికారులు అప్రమత్తమై నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాలు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సాగ శ్రీను నాగరాజు, నాగేష్, భరత్, యాదగిరి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఏవో నాగమాధురి అన్నారు. శుక్రవారం మండలంలో పలు విత్తన, ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పకుండా రసీదు ఇవ్వాలన్నారు. విత్తన అమ్మకాల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏఈవో జనార్ధన్, తదితరులున్నారు.

# నేడు ఢిల్లీ నుంచి మంద కృష్ణ మాదిగ రాక

## ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు




**ప్రజాపక్షం/హనుమకొండ :** భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును స్వీకరించి ఢిల్లీ నుండి నేడు మందకృష్ణ మాదిగ వరంగల్ నగరానికి విచ్చేయుచున్నారని, ఘనంగా స్వాగతం పలకడానికి వరంగల్ రైల్వే స్టేషన్ వేదికగా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని జాతీయస్థాయిలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. హన్మకొండ ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశ్రీ పురస్కారం మందకృష్ణ మాదిగ కి లభించడం మాదిగ జాతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. తరతరాలుగా సమాజం నుండి వెలివేతకు అంటరానితనాన్ని గురై అవమాన పడ్డ జాతికి మంద కృష్ణ మాదిగ వల్లనే నేడు గౌరవం, గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఆధునిక భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడ్డ ఒకే ఒక ఉద్యమంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం చరిత్రలో నిలబడుతుందని అన్నారు. ఇంత గొప్ప ఉద్యమాన్ని నడిపించిన మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని చూసి మాదిగ జాతి అలాగే సమాజం గర్వపడుతుందన్నారు. పద్మశ్రీ పురస్కారం స్వీకరించి ఢిల్లీ నుండి నేరుగా వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ గారికి ఘనంగా స్వాగతం పలకడం మాదిగ జాతి బాధ్యత అని అన్నారు. మంద కృష్ణ మాదిగ, సాయంత్రం ఐదు గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ చేరుకుంటారని,అక్కడ ఘనంగా స్వాగతం పలుకుతామని, అక్కడ నాయకులకు కార్యకర్తలకు అభివాదం చేసిన తర్వాత రైల్వే స్టేషన్ నుండి వాహనాల ద్వారా ర్యాలీగా హెడ్ పోస్ట్ ఆఫీస్, వరంగల్ చౌరస్తా, పోచమ్మ మైదానం, ఎంజీఎం, ములుగు రోడ్డు, హన్మకొండ చౌరస్తా, అశోక జంక్షన్ నుండి హనుమకొండ బస్టాండ్ మీదుగా కాలోజీ కళాక్షేత్రం వరకు ర్యాలీ కొనసాగుతుందని అన్నారు. అనంతరం కాళోజి కళాక్షేత్రంలో జాతీయ స్థాయిలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయస్థాయిలో అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ శ్రేణులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎంఎస్పి జాతీయ నేతలు మంద కుమార్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ, ఎంఎస్పి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వైకె విశ్వనాథ్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎస్ నరేంద్ర బాబు మాదిగ, పుట్ట రవి మాదిగ, కొయ్యడ మల్లేష్ మాదిగ, మంద రాజు మాదిగ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ , ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ,ఎంవైఎస్ జాతీయ నాయకులు చేతల్ల శివ మాదిగ కందికట్ల విజయ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గోదావరి తీరం వద్ద గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గోదావరి తీరం వద్ద శుక్రవారం గుర్తు తెలియని 65 సంవత్సరాల వృద్ధుడి మృతదేహం గుర్తించినట్టు పోలీసులు తెలిపారు.గోదావరి తీరం వద్ద చేపలు పట్టేందుకు వెళ్ళిన స్థానికులకు శవంగా పడి ఉన్న మృ తదేహాన్ని గుర్తించి గ్రామ పంచాయతీ కారోబార్ కు సమాచారం అందించారు. మృతుడు నీలిరంగు ప్యాంటు,క్రీంరంగు చొక్కా ధరించి పక్కనే గడ్డి మందు బాటిల్ ఉండటంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కారోబార్ సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఫోటోలో కనిపిస్తున్న గుర్తు తెలియని మృతదేహం ఆచూకి తెలిస్తే కాళేశ్వరం ఎస్ఐ నెంబర్ 8712658115 గాని కాళేశ్వరం పోలీసు స్టేషన్ 8712558137 నెంబర్ గాని సమాచారం అందించాలని కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి తెలిపారు.

## రైతులు విత్తన కొనుగోలు రసీదులు భద్రపరుచుకోవాలి




**ప్రజాపక్షం/నెక్కొండ:**రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన సందర్భంలో షాప్ యజమాను ఇచ్చే రసీదును బద్ధపరచుకోవాలని శుక్రవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో జిల్లా వ్యవసాయ శాఖ విత్తన టాస్క్ ఫోర్స్ ఏడిఏ దామోదర్ రెడ్డి, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ సన్నాయిల శ్రీనివాస్ ఎస్సై మహేందర్, లు సంయుక్తంగా మండల కేంద్రం లోని పలు విత్తన షాపులను తనిఖీ చేశారు. షాపూర్‌లోని విత్తనాల ప్యాకెట్లు వాటిపై ఉన్న కంపెనీ సీరియల్ నెంబర్లు ముద్రలు స్టాక్ రిజిస్టర్ స్టాక్ ను తదితర వివరాలను పరిశీలించి షాపు నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఏ షాపులో ఎక్కడైన విత్తనాలు కొనుగోలు చేసిన ఆ షాపు యజమాని ఇచ్చారా సీతను భద్రపరుచుకోవాలని నకిలీ విత్తనాలు అయినచో, రసీదు ద్వారా అధికారులు ప్రభుత్వం రైతుకు న్యాయం చేయగలరని అందుకై రైతు తప్పనిసరిగా రసీదులు భద్రపరుచుకోవాలని వారు సూచించారు. ఈతనిఖీల్లో మండల వ్యవసాయ అధికారులు గోపాల్ రెడ్డి, నాగరాజు , ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆచూకీ చెప్పండి బహుమతి పొందండి

### ఎస్ఐ టివిఆర్ సూరి



**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన రాంపూరీ రాజేష్ అలియాస్ ఎంపురం రాజేష్ తండ్రి కొట్టె న్న కోర్టుకు హాజరు కాకుండా 2018 సంవత్సరంలో నమోదైన కేసు క్రైమ్ నెంబర్ 104/201 కేసులో తప్పించుకుని తిరుగుతున్నాడని ఆయన ఆచూకీ తెలిపిన పట్టించిన వారికి తగిన పారితోషికం ఇవ్వనున్నట్లు స్థానిక ఎస్సై సూరి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రాజేష్ 8 కేసుల్లో నిందితుడిగా ఉండి గత కొంత కాలంగా పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా త ప్పించుకుని తిరుగుతూ కోర్టు వాయిదాలకు హాజ రు కావడం లేదన్నారు. ఇతని ఆచూకీ తెలిసినవారు 8712670092, 8712670093కి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని వారి పేర్లను గొప్యంగా ఉంచుతామణి పట్టించినవారికి బహుమతి రూపంలో వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుందని ఎస్సై సూరీ తెలిపారు.

## సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తెలిపారు. శుక్రవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13 వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 74 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పోలీస్‌శాఖ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేం ద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని, పరీక్ష కేం ద్రం వద్ద అత్యవసర మం దులతో పాటు ఏఎన్ఎం, సిబ్బందిని నియమించాలని వైద్యాధికారికి సూ చించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని తెలిపారు. పరీక్షలను అదికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాస్ కాపీయింగ్‌కు అవకావం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిఈఓ పాణి, డిఎంహెచ్ఓ గోపాల్‌రావు, ఆర్‌టిసి డిపో మేనేజర్ జ్యోత్స్న, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి అప్పని జయదేవ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ

### రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు డిమాండ్



**ప్రజాపక్షం / నర్సంపేట :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని, జూన్ 3వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు పిలుపు నిచ్చారు. రైతు భరోసా సమస్యల మీద జూన్ 3వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు జరుగు ధర్నా కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా ని జయప్రదం చేయాలని కోరుతూ నర్సంపేట కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ రైతాంగం యెడల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నదని అన్నారు. ఎన్నికలకు ముందు ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి దానిని 12 వేలకు కుదించి గత సంవత్సరము ఖరీఫ్ సీజన్ డబ్బులు జమ చేయకపోవడమే కాక రబీ సీజన్లో కూడా డబ్బులు రైతులకు పూర్తిస్థాయిలో జమ చేయలేదని విమర్శించారు. ఈ సంవత్సరము నైరుతి రుతుపవనాలు ముందే రావడంతో రైతులు విత్తనాలు వేసే కార్యక్రమము ప్రారంభించారని, విత్తనాలకు ఇతర పెట్టుబడులకు ఉపయోగపడే విధంగా ఇంతకుముందు రైతుబంధు రైతుల అకౌంట్లో ముందే జమ అయ్యేది. కానీ రాష్ట్ర ప్రభుత్వము నేటి కూడా రైతు భరోసా గురించి ఆలోచిస్తున్నట్టుగా కనిపించట్లేదు. కావు న వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు కట్కూరి శ్రీనివాసరెడ్డి, కొలువుల శివ, హన్మకొండ సంజీవ, పస్తం ఎల్లయ్య, గణిపాక ప్రశాంత్, గట్ల నరసింహ రాములు, జగన్నాథం, కార్తీక్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

### ప్రధానోపాధ్యాయుడు రాజి రెడ్డి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** పాఠశాలలో విద్యా ప్రమాణాలకు కృషి చేస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజి రెడ్డి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సాతనిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువతతో సమావేశం నిర్వమించారు.ఈ సందర్భం గా నూతన విద్యా సంవత్సరానికి బడిబాట, పాఠశాల అడ్మిషన్స్,మౌళిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాలను పెంచడంపై చిర్చించారు. .ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచవ కోట రాజ బాబు,మాజీ సడ్పిటీసీ గుడాల అరుణ,మాజీ ఎంపిపి రాణీ బాయి,యువజన నాయకులు అస్రార్ ఖురేషి,దాగం సంతోష్,చక్రధర్,ఐత తిరుపతి రెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి ఫొటో గ్రాఫర్‌పై దాడిని ఖండించిన మండల ఫొటోగ్రాఫర్లు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** హైధరాబాద్‌లోని మేడిపల్లిలో ఫోటోగ్రాఫర్లపై దాడి చేసిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల ఫోటోగ్రాఫర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఫోటో గ్రాఫర్లపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల ఫోటోగ్రాఫర్లు నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండ ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, కోశాధికారి బాబు, సభ్యులు ప్రదీప్‌కుమార్, శ్రీనివాస్, సతీష్, నాని, సంతోష్, శ్రీకాంత్, సోమేశ్వర్, శేఖర్, రమణ, సురేష్, రమేష్, మహేందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన ధారణ లక్ష్మి నారాయణ అనారోగ్యంతో మృతిచెందగా అమ్మచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్‌లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధులు రత్నాకర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.